# మెగా విరాళం

## కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు సినీ నటులు చిరంజీవి,రామ్ చరణ్ రూ.కోటి విరాళం..



ప్రజావినికిడి,(హైదరాబాద్): కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. ఈ ఘటన పై స్పందించి సహాయక చర్యల కోసం పలువురు సినీ తారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. చిరంజీవి-రామ్ చరణ్ సంయుక్తంగా కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.కోటి విరాళం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు సోషల్ మీడియా వేదికగా సానుభూతి తెలిపారు.

# బలగం సినిమా యూనిట్‌కు కెటిఆర్ అభినందనలు




హైదరాబాద్: తెలంగాణ నేపథ్యంలో నిర్మించిన రెండు సినిమాకు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు దక్కాయి. ఉత్తమ చిత్రంగా 'బలగం', ఉత్తమ దర్శకుడిగా వేణు యేల్దండి, 'దసరా' సినిమాలోని నటించిన హీరో నానికి ఉత్తమ నటుడి అవార్డులు వరించాయి. ఈ సందర్భంగా బలగం సినిమా యూనిట్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభినందనలు తలెఇపారు. ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడిగా ఎంపికకావడంతో ఆయన తన తన ట్విట్టర్‌లో పోస్టు చేశారు. దర్శకుడు వేణు, చిత్ర బృందాన్ని అభినందించారు. సినిమా యూనిట్ కష్టపడి పని చేయడంతో ప్రతిఫలం దక్కిందని, భవిష్యత్‌లో మరిన్ని సాధించేందుకు ఇది మొదటి అడుగు అని ప్రసంశించారు. 69వ ఫిల్మ్‌ఫేర్ సౌత్-2024 వేడుక శనివారం రాత్రి హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. దక్షిణాది చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖ నటీనటులు ఈ వేడుకకు హాజరయ్యారు.







# రంగమార్తాండ క్రెడిట్ మొత్తం కృష్ణవంశీ కి చెందుతుంది


## :నిర్మాత కాలిపు మధు..

ప్రజావినికిడి,(సినిమా):
క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రాజ్యశ్యామల ఎంటర్టైన్మెంట్స్ %డ% హౌస్ ఫుల్ మూవీస్ బ్యానర్ పై గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం రంగమార్తాండ. విమర్శకుల ప్రసంశలు పొందిన ఈ చిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం పోటీపడి నటించారు. దర్శకుడు కృష్ణవంశీ ఈ సినిమాను తీర్చి దిద్దిన తీరు అద్భుతం.
ఇళయరాజా సంగీతం, సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్యం ఇలా సినిమాకు ప్రతీది ఒక హైలెట్ గా నిలిచాయి. ముఖ్యంగా బ్రహ్మానందం,ప్రకాష్ రాజ్ హాస్పిటల్ ఎపిసోడ్ సినిమా చూసిన పతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. అలా చక్రపాణి,



రాఘవరావు పాత్రలు కొంతకాలం ప్రేక్షకుల మనసులో చారగని ముద్ర వేసుకున్నాయి.
తాజాగా జరిగిన 69వ ఫిలిం ఫేర్ అవార్డ్స్ సౌత్ లో రంగమార్తాండ సినిమాకు రెండు అవార్డ్స్ వరించాయి. బెస్ట్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో ప్రక్షాష్ రాజ్ కు అలాగే బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ మేల్ క్యాటగిరిలో బ్రహ్మానందం కు అవార్డ్స్ రావడం విశేషం.. ఈ సందర్భంగా నిర్మాత కాలిపు మధు మాట్లాడుతూ,"ఆగస్ట్ 5న పుట్టినరోజు జరుపుకుంటున్న నాకు ఈ పుట్టినరోజు చాలా ప్రేత్యేకం,మా రంగమార్తాండ సినిమా ఫిలిం ఫేర్ అవార్డ్స్ సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ క్రెడిట్ మొత్తం కృష్ణవంశీ గారికి చెందుతుంది, త్వరలో మరో మంచి ప్రాజెక్టు సుమంత్ గారితో సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో "మహేంద్రగిరి వారాహి" సినిమాతో రాబోతున్నానని తెలిపారు.

# బాలయ్య వారసుడి కోసం ఖుషీ?





ఎట్టకేలకు నటసింహ బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఖరారైన సంగతి తెలిసిందే. తనయుడిని బాలయ్య యంగ్ మేకర్ ప్రశాంత్ నీల్ చేతుల్లో పెట్టి బాధ్యతా నీదేనంటూ సీన్ లోకి వచ్చారు. ఎంతో మంది మేకర్స్ ఉన్నా? బాలయ్య ఏరికోరి మరీ ప్రశాంత్ నీల్ ని సెలక్ట్ చేసుకున్నారు. అతడి ట్యాలెంట్ నిమెచ్చి ఇచ్చిన అవకాశం. ప్రశాంత్ వర్మ హనుమాన్ తో పాన్ ఇండియాలో సంచలనం సృష్టించడం తోనే ఇదంతా సాధ్యమైంది. మరి మోక్షజ్ఞని వెండి తెరపై ఎలా ఆవిష్కరిస్తాడు? అన్నది చూడాలి. బాలయ్య అభిమానులు మాత్రం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. ఇదంతా ఒకే. మరి మోక్షజ్ఞ హీరోయిన్ సంగతేంటి? అంటే ఇదీ చిన్న విషయం కాదు. నందమూరి వారసుడు కాబట్టి ప్రతీ విషయంలో పిన్ టూ పిన్ జాగ్రత్తలు తప్పనిసరి. హీరోయిన్ ఎంపిక అంటే ఎన్నో విషయాలు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అలా ఆలోచించిన ప్రశాంత్ నీల్...మోక్షజ్ఞకి జోడీగా ఖుషీ కపూర్ అయితే ఎలా ఉంటుంది? అన్న ప్రపోజల్ బాలయ్య ముందుకు తీసుకెళ్లినట్లు లీకులందుతున్నాయి. ఈ ప్రపోజల్ కి బాలయ్య కూడా పాజిటివ్ గా స్పందించారుట. ఇదే నిజమైతే ఖుషీకి సైతం టాలీవుడ్ నుంచి ఇది అవకాశమే అవుతుంది. ఇప్పటికే బాలవుడ్ లో ది అర్చీస్ లో నటించింది. కానీ హీరోయిన్ గా మాత్రం కరణ్ జోహార్ బ్యానర్ లోనే లాంచ్ అవుతుంది. ఖుషీతో కరణ్ డెబ్యూని స్పెషల్ గా ప్లాన్ చేసి దించుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో టాలీవుడ్ డెబ్యూ సైతం ప్రతిష్టాత్మక సినిమా అయితే అంతకు మించిన లక్కీ గాళ్ల్ ఎవరుంటారు? ప్రస్తుతం ఈ విషయంపై మేకర్స్ ఖుషీ కపూర్ తండ్రి బోనీకపూర్ తో చర్చలు జరుపు తున్నట్లు సమాచారం. కాంబినేషన్ సెట్ అయితే గనుక వెండి తెరపై మోక్షజ్ఞ, ఖుషీ కపూర్ జోడీ ఎంతో అందంగా ఉంటుంది. ఇప్పటికే సిస్టర్ జాన్వీ కపూర్ దేవరతో టాలీవుడ్ లో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే.




# డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్

## : పూరి మార్క్ మాస్ ధమాకా ట్రీట్

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని.. డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కలయికలో బ్లాక్ బస్టర్ హిట్ %-%ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ గాడబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 15 ఆగస్ట్ 2024న ఇది థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ కిక్కు పెంచాయి. పూరి మరోసారి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో స్పెషల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని ఒక అంచనా ఉంది. ఆ అంచనాల్ని రెట్టింపు చేస్తూ ఈ రోజు సాయంత్రం విడుదల చేసిన డబుల్ ఇస్మార్ట్‌ట్రైలర్ ఎగ్జయిట్ చేస్తోంది. ట్రైలర్ ఆద్యంతం పూరి మార్క్ ట్రీట్‌మెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అలాగే రామ్ మొదటి భాగం కంటే రెట్టించిన ఎనర్జీతో నటించాడని ట్రైలర్ చెబుతోంది. పార్ట్ 1లో చూపించినట్టే మెమరీ చిప్ ని రామ్ మెదడులోకి ఇన్ సర్ట్ చేసి పూరి మరోసారి మ్యాజిక్ చేయబోతున్నాడు. మెమరీ చిప్‌లోనే అసలు మ్యాజిక్ దాగి ఉంది. ముఖ్యంగా ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్న సంజయ్ దత్ సినిమాకి అతి పెద్ద ఆకర్షణ అనడంలో సందేహం లేదు. కేజీఎఫ్ అధీరాగా ఆకట్టుకున్న సంజూ ఇస్మార్ట్ శంకర్‌లో క్రూరమైన విలన్‌గానే కాదు కామిక్ టైమింగ్ తోను మెప్పిస్తాడని అర్థమవుతోంది. విలన్ బలవంతంగా మెమరీ చిప్ ని ఇస్మార్ట్ శంకర్ మెదడులోకి పంపించే ప్రయత్నంలో ఉండగా ఏం జరిగిందన్నది ట్రైలర్ లో ఆసక్తిగా చూపించారు. మార్ ముంత చోడ్ ముంత అంటూ మాస్ ఎనర్జిటిక్ స్టెప్పుటతో రామ్ అదరగొడుతున్నాడు. ఇక ఇందులో పూరి సినిమాల్లో రెగ్యులర్ గా కనిపించే తల్లి కొడుకు సెంటిమెంట్.. స్ఫూర్తి నింపుతుంటే... షాయాజీ షిండే ఒక కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ట్రైలర్ ఆద్యంతం పూరి మార్క్ డైలాగులు ఎంటర్ టైనింగ్ గా వర్కవుట్ అయ్యాయి. ఇక కథానాయికను ఎప్పటిలానే బోల్డ్ అవతార్ లో ప్రెజెంట్ చేసారు పూరి. ఎనర్జిటిక్ హీరోకి తగ్గట్టుగానే నభానటేష్ ని రీప్లేస్ చేసేలా ఇస్మార్ట్ బ్యూటీతో మ్యాజిక్ చేస్తున్నారు. ట్రైలర్ జెట్ స్పీడ్ తో దూసుకెళుతోంది. ట్రైలర్ లో ఉన్న ఎనర్జీ ఎంటర్ టైన్ మెంట్ థియేటర్లలో వర్కవుటైతే పూరీకి మళ్లీ కంబ్యాక్ హిట్ దక్కినట్టే. ఆగస్టు 15 వరకూ వేచి చూడాలి. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ పోతినేని లవర్ పాత్రలో కావ్య థాపర్ నటించింది. ఈ చిత్రంలో సంజయ్ దత్ విలన్ పాత్రలో నటించారు. ఈ పాన్-ఇండియన్ చిత్రానికి మణి శర్మ సంగీతం అందించారు. ట్రైలర్ లో నేపథ్య సంగీతం ఇంప్రెస్ చేసింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI No :TELTEL/2023/85745, E mail id : ashok.laghs123@gmail.com, Cell. No: 8978701613